సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 14, జులై 2024 పేజీలు - 8

# స్వామి వారిని దర్శించుకున్న ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని స్వర్ణగిరిలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామిని ఉప్పల్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి దంపతులు శనివారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు తోడుకుని స్వామి వారి ఆశీర్వాదంలను అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాటలాడుతు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం తమ అదృష్టం అని,ఈ ప్రాంత ప్రజలను దండిగా దీవెనలు నింపాలని కోరుకున్నట్టు తెల్పారు.

## ఉమ్మడి నల్గొండ జిల్లాకు

# 30 డీలక్స్, 30 ఎక్స్‌ప్రెస్ బస్సులు మంజూరు చేస్తాం

**నార్కట్‌పల్లి డిపోకు పునర్‌వైభవం తీసుకొస్తాం**

**నల్గొండ నుండి తిరుపతి, హైదరాబాద్‌లకు ఏసీ బస్సులు మంజూరు చేస్తాం**

**రాష్ట్ర టాన్స్పోర్ట్, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**



*నల్గొండ జిల్లా బ్యూరో*

నూతన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత న ష్టాలలో నడుస్తున్న ఆర్టీసీ సంస్థను బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని బస్సు డిపోలో నల్గొండ-హైదరాబాద్‌కు ఒక ఏసీ బస్సును, 4 డిలక్స్ బస్సులను అలాగే పల్లెవెలుగు బస్సును రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆర్టీసి సంస్థను, కార్మికులను సంరక్షించేందుకు నూతన ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన 48 గంటలలోపే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, నూతనంగా 1000 బస్సులను కొనుగోలు చేశామని మరో 1500 బస్సులను కొనుగోలు చేసేందుకు ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపారు. నల్గొండ జిల్లాకు 30 డీలక్స్, 30 ఎక్స్‌ప్రెస్ బస్సులు మంజూరు చేస్తామని, అలాగే నల్గొండ నుండి తిరుపతి, హైదరాబాద్‌లకు ఏసీ బస్సులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. నల్గొండ జిల్లాలో 7 బస్సు డిపోలు ఉన్నాయని 645 బస్సులను రెండు లక్షల 5500 కిలో మీటర్లు ప్రయాణజంచి 3 లక్షల మంది ప్రయాణికులు గమ్యస్థానాలకు చేరుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండవ రోజే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించిందని, 60 నుండి 70 కోట్ల మంది మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. ఆర్టీసీని బలోపేతం చేసేందుకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. అప్పుల్లో ఉన్న ఆర్టీసీని పైకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. హైదరాబాద్ తర్వాత ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు, 35 లక్షల జనాభాను కలిగి అతిపెద్ద జిల్లాగా నల్గొండ ఉందని, అందువల్ల నల్గొండ జిల్లాకు ప్రత్యేకంగా 25 బస్సులతో పాటు నార్కెట్‌పల్లి ఆర్టీసీ డిపోకి పునర్‌వైభవం తీసుకురావాలని ఉమ్మడి నల్గొండ జిల్లా మొత్తానికి 100 బస్సులను మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రి విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, ఆర్టీసి ఆర్ఎం రాజశేఖర్, డిప్యూటీ ఆర్ఎం శివశంకర్, ఆర్టీసి అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అక్రమ గంజాయి రవాణా చేస్తున్న నిందితుడి అరెస్ట్

**మిర్యాలగూడలో 35 లక్షల విలువగల 140.585 కిలోల గంజాయి, రెండు కార్లు స్వాధీనం**

**నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**






*నల్గొండ జిల్లా బ్యూరో*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లాలో గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణపై ఉక్కుపాదం మోపి నిరంతర నిఘాలో భాగంగా నమ్మదగిన సమాచారం మేరకు మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో మిర్యాలగూడ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఎస్సై రవి వారి సిబ్బంది పట్టణంలో గాలింపు చర్యలలో ఉన్న క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో మిర్యాల గూడ పట్టణ శివారు నందు అనుమానాస్పదంగా కనిపించిన రెండు వాహనాలు తనిఖీ చేయగా అందులో దాదాపు నలుగురు వ్యక్తులు పోలీసు వారిని చూసి పారిపోగా ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా అట్టి వాహనంలో 140.585 కిలోల గంజాయి పట్టుబడింది. అదుపులోకి తీసుకున్న వ్యక్తి భూక్యా రాముని విచారించగా ఈ రెండు వాహనాలు సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలానికి చెందిన నూనవత్ జగన్, నూనావత్ మంచ్యా నాయక్‌ల ఆదేశాల మేరకు ఒకటి హైదరాబాద్ నుండి మరొకటి సూర్యాపేట నుండి దేవరకొండ ప్రాంతంలో మద్దిమడుగు వెళ్లేదారిలో నిర్జన ప్రదేశంలో గుర్తు తెలియని వ్యక్తులు సరఫరా చేసిన గంజాయిని రెండు వాహనాలలో లోడ్ చేసుకొని జగన్, మంచ్య నాయక్ ఆదేశాల మేరకు రవాణా చేస్తున్నట్లు తెలిపారు. పరారిలో ఉన్న నిందితుల గురించి డిఎస్పీ మిర్యాలగూడ ఆధ్వర్యంలో ముగ్గురు సిఐలతో మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలిస్తున్నారు. నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి. 1. నూనావత్ జగన్, 32 సం.రాలు. పెన్ పహాడ్ మండలం పరారీలో ఉన్నాడు. 2. నూనావత్ మంచ్య నాయక్ 45 సం.రాలు పెన్ పహాడ్ మండలం పరారీలో ఉన్నాడు. 3. ఆంగోతు నాగరాజు 33 సం.రాలు పెన్ పహాడ్ మండలం పరారీలో ఉన్నాడు. 4. బాణోతు సాయి 28 సం.రాలు ఖమ్మం జిల్లా 5. భూక్యరాము 35 సం.రాలు లాల్‌సింగ్ తండ, పెనపహాడ్ మండలం (అరెస్ట్ చేయబడిన వ్యక్తి) స్వాధీన పరచుకున్న సొత్తు వివరాలు 140.585 కిలోల గంజాయి

మిగతా 2లో

## మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయిల

# విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రులు

**రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుంది**

**రాష్ట్ర బిసి సంక్షేమ, ట్రాన్స్‌పోర్ట్ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్**



వివరాలు 2లో

# విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రులు

ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో






రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర బిసి సంక్షేమ, టాన్స్పోర్ట్ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ భవన్ వద్ద ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయిల విగ్రహాలను రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చదువు ఉండకూడదనే మూఢ నమ్మకాలు ఉన్న సమయంలో సావిత్రిబాయి పూలే చదువు కోసం ఎంతో కృషి చేశారని, పాఠశాలలు స్థాపించారన్నారు. సావిత్రిభాయి పూలే జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమ కోసం కట్టుబడి ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీసీ కార్పోరేషన్లను నిధులు మంజూరు చేశామని తెలిపారు. రాబోయే కాలంగా కులగణన చేపట్టేందుకు నిర్ణయించామన్నారు. కుల వృత్తులకు ప్రోత్సాహకం, బీసీ పారిశ్రామిక వేత్తలకు సహకారం అందించేలా ప్రాదాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. బీసీ విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్, గత ప్రభుత్వ హయాంలో ఉన్న బకాయిలను దశల వారిగా తీరుస్తామన్నారు. రాష్ట్ర రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బీసీలు, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 80 కోట్ల రూపాయలతో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌ను నిర్మించనుందని తెలిపారు. నల్గొండలో ఎస్ఎల్బీసి కాలనీ వద్ద ఈ హాస్టల్ నిర్మించనున్నామని, చదువుతోనే అభివృద్ధి సాధ్యమవుతందని అన్నారు. పూలే ఆశయాలు, ఆదర్శాలకు అనుగుణంగా అందరు పనిచేయాలన్నారు. జిల్లాలోని బిసి గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో ఉన్న సమస్యల పరిష్కారానికి, ఫీజు రియంబర్స్‌మెంట్ ఇతర సమస్యలకు తన ఎమ్మెల్యే నిధుల నుండి కోటి 20 లక్షల రూపాయలు మంజూరు చేసేందుకు మంత్రి సమ్మతి తెలిపారు. జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు చక్రదర్ రామరాజు తదితరులు మాట్లాడారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, వివిధ కుల సంఘాల అధ్యక్షులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అక్రమ గంజాయి రవాణా చేస్తున్న నిందితుడి అరెస్ట్

*(మొదటిపేజీ తరువాయి)*

(35 లక్షల విలువగలది), మహేంద్ర బొలెరో వాహనం, మహేంద్ర మేరాజో వాహనం. ఈ కేసులో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో మిర్యాలగూడ వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ సుధాకర్, హాలియా ఇన్స్‌పెక్టర్ జనార్ధన్, హాలియా ఎస్సై సతీష్, మిర్యాలగూడ వన్ టౌన్ ఎస్ఐ రవి, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

***అక్రమ గంజాయి, మాదకద్రవ్యాలు సరఫరా చేస్తే ఉపేక్షించేది లేదుః జిల్లా ఎస్పీ***

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మాదకద్రవ్య వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉక్కుపాదంతో అణిచివేస్తామని, ఎంతటి వారైనా ఉపేక్షించం, యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తులను నాశనం చేసుకోవద్దన్నారు. గంజాయి విక్రయాల గురించి గాని, సేవించే వ్యక్తుల గురించి ఏ రూపంలోనైనా మాదకద్రవ్యాలను సరఫరా చేసేవారి గురించి మీకు సమాచారం తెలిస్తేమ డయల్ 100 ద్వారా లేదా నేరుగా తెలియజేయవచ్చున్నారు.

# గుత్తేదారు నిర్లక్ష్యం... అధికారుల అలసత్వం

## నిధులున్నా ముందుకు సాగని పనులు

## పనులను ప్రారంభించి అసంపూర్తిగా వదిలేశారు



శాలిగౌరారం మేజర్ న్యూస్ః రహదారుల నిర్మాణాల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నాయకులు చెప్పుకొచ్చారు. కానీ అవేం లేకుండా రహదారుల నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని ప్రజలు అంటున్నారు. శాలిగౌరారం మండల కేంద్రం నుంచి ఊట్కూరు మీదుగా చౌళ్ల గూడెం వద్ద ఉన్న 365 తానం చర్ల జాతీయ రహదారికి కలిపే ఉద్దేశ్యంతో 7 కిలోమీటర్ల మేరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారి నిర్మాణానికి గతేడాది రాష్ట్ర ప్రభుత్వం 3.02 కోట్లు రూపాయలు (బీటీ రెన్యువల్, రెండు వరసల సీసీ రహదారి)కి నిధులు మంజూరు చేసి అప్పటి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ రెడ్డి పనులు ప్రారంభించారు. గతంలో ప్రారంభించిన రెండు వరుసల సీసీ రోడ్ల పనులను ప్రారంభించి అసంపూర్తిగా వదిలేశారు. గుత్తేదారు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు, వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ఏడాది గడుస్తున్న పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా మారింది. నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసి ఇబ్బందులు తొలగించాలని వాహనచోదకులు మండల ప్రజలు కోరుతున్నారు.

***గుత్తేదారులపై చర్యలు తీసుకుంటా.... సంతోశ్ (ఆర్ అండ్ బి ఎఈ)***

గుత్తేదారు జాప్యంతో రోడ్డు అభివృద్ధి పనులు నిలిచిపోయినట్లు మా దృష్టికి వచ్చింది. గుత్తేదారునికి నోటీసులు ఇచ్చాము. ప్రస్తుత పరిస్థితి జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం, పనుల్లో వే గం పెంచి వీలైనంద త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం.

# కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు...

## రాజాపేటలో ఖాళీ అవుతున్న కారు

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో చేరికలు

రాజాపేట మేజర్ న్యూస్ః బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరికలు జోరుగా కొనసాగుతున్నాయని పార్టీని వీడిన వారి సంఖ్య పెరుగుతుండడంతో బీఆర్ఎస్ పార్టీకి తలనొప్పిగా మారిందని పార్టీ మారుతున్న వారి వివరాలు ముందు తెలిసినా వారిని అదుపుచేయడంలో బీఆర్ఎస్ నాయకత్వం విఫలం కావడంతో కాంగ్రెస్‌లో చేరికల సంఖ్య పెరుగుతున్నట్లు తెలుస్తుంది. తాజాగా రాజాపేట మండలం నుండి వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మోత్కూపల్లి జ్యోతి ప్రవీణ్, పాండవుల భాను ప్రకాష్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, బిల్లా శ్రీను, రేగు సిద్దులు, ఆధ్వర్యంలో సుమారు 500 మంది కాంగ్రెస్‌లో చేరారు. వీరందరికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు కొత్త పాత అనే తేడా లేకుండా పనిచేయాలని, కష్టపడ్డ కార్యకర్తలకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందనాన్రు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, నమిలే మహేందర్ గౌడ్, ఇంజ నరేష్, మహేష్, బల్ల యాదేశ్, కల్లెం పాండు పాల్గొన్నారు.



## నల్లబండగూడెం సాయి మందిరంలో

# గురుపౌర్ణమి పూజలు



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : నల్లబండగూడెం సాయి మందిరంలో గురుపౌర్ణమి సందర్భంగా 20, 21 తేదీల్లో విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు పేర్కొన్నారు. వేడుకల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. 20వ తేదీన ఉదయం 5 గంటలకు కాగడ హారతితో పూజలు ప్రారంభమవుతాయన్నారు. 21న విశేష పూజలు ఉంటాయన్నారు. అదే రోజు మధ్యాహ్నం అన్నదానం నిర్వహిస్తామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## పాస్టర్ ఏసయ్య





కోదాడ, మేజర్ న్యూస్ : పర్యావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని నయానగర్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ పాస్టర్ ఏసయ్య కోరారు. చర్చ్ ఆవరణలో మొక్కలు నాటినట్లు పేర్కొన్నారు. వాటి ఫలాలను చర్చ్ విద్యార్థులు పరిశీలించారు. విద్యార్థులతో పలు మొక్కలు నాటించారు. చిన్నారులకు పుస్తకాలు అందజేశారు.

# పారిశుద్ధ్య కార్మికులతో సంయుక్త భోజనం చేసిన ఎమ్మెల్యే

మిర్యాలగూడ టౌన్ మేజర్ న్యూస్ః శనివారం మిర్యాలగూడ పట్టణంలోని నేను నా మిర్యాలగూడ పట్టణ పారిశుద్య స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొని పారిశుద్య కార్మికులతో కలిసి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సామూహిత బంతి భోజనం చేయడం జరిగింది. అనంతరం వారితో కూర్చొని పట్టణ పారిశుద్య కార్యక్రమం గురించి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వారితో కూర్చోని సాముహిక భోజనం చేయడంతో పారిశుద్య కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# పీడిఎస్ బియ్యం పట్టివేత



అడవిదేవులపల్లి మేజర్ న్యూస్: ఈ నెల 5న హుజూర్‌నగర్ నుండి వాడపల్లి గ్రామం మీదుగా తెలంగాణ రాష్ట్ర తెల్లరేషన్ కార్డు లబ్ధిదారుల కొరకు రాష్ట్ర ప్రభుత్వంచే ఇవ్వబడుచున్న పీడిఎస్ బియ్యంను అక్రమంగా లారీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తరలిస్తుండగా, వాడపల్లి పోలీస్ వారు పట్టుకొని కేసు నమోదు చేసి కారకులైన వారిని రిమాండ్‌కు తరలించడం జరిగింది. అదే కేసులో బియ్య వ్యాపారం చేసే దాచేపల్లి గ్రామానికి చెందిన కల్లూరి లింగయ్య తండ్రి బుల్లయ్యను, జోగుపర్తి ముక్కటేశ్వర రావు ముక్కంటి తండ్రి వెంకట్రామయ్యలను శనివారం వాడపల్లి ఎస్సై ఈ. రవి పట్టుకుని రిమాండ్‌కు పంపించారు.

# గుండెపోటుతో మాజీ ఎంపీపీ మృతి



గుండాల, మేజర్ న్యూస్: గుండాల తాజా మాజీ ఎంపీపీ తాండ్ర అమరావతి(27) గుండెపోటుతో మృతిచెందారు. శనివారం ఉదయం 6 గంటల సమయంలో బాత్‌రూంకు వెళ్లగా గుండెపోటుతో అక్కడే కుప్పకూలి పోయారు. ఎంతకూ బయటకు రాకపోవడంతో భర్త శోభన్ వెళ్లి తలుపు తీసి చూడగా అపస్మారక స్థితిలో పడి ఉన్నారు. చికిత్స కోసం జనగాం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. ఆమె బీఆర్ఎస్ నుండి మరిపడిగ ఎంపీటీసీగా పోటీచేసి గెలిచి ఎంపీపీ అయ్యారు. ఇటీవలే పదవీకాలం ముగిసింది. చిన్న వయస్సులోనే గుండెపోటుతో మృతిచెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఆమె మృతి పట్ల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సంతాపం తెలిపారు. స్వగ్రామం మరిపడిగలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

### వాస పళ్లయ్య సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కన్వీనర్



నేరేడుచర్ల మేజర్ న్యూస్: నేరేడుచర్ల మున్సిపాలిటీలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కన్వీనర్ వాస పళ్లయ్య డిమాండ్ చేశారు. నేరేడుచర్ల పట్టణంలోని ఉత్తమ్ పద్మావతి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాస పళ్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో గత కొంతకాలంగా సరిపోను సిబ్బంది లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వర్షాలు వస్తున్నందున మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి జ్వరాలు వస్తున్నందులన సిబ్బందిని పెంచి మందులను ఆసుపత్రిలో అందుబాటులో విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తెమ్మ మాలాంబి, పావని, లక్ష్మీ రమణ, చెన్నమ్మ, ఫాతిమా, లక్ష్మయ్య, శైలబి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ మొగిలిచర్ల రంగయ్య 12వ వర్ధంతి




నేరేడుచర్ల మేజర్ న్యూస్: సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ మొగిలిచర్ల రంగయ్య 12వ వర్ధంతిని శనివారం నేరేడుచర్ల, అరిబండి భవన్ సీపీఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేరేడుచర్ల కేంద్రంలో ట్రాక్టర్ మెకానిక్‌గా తన జీవితాన్ని ప్రారంభించిన కామ్రేడ్ రంగయ్య నేరేడుచర్ల కేంద్రంలో సీపీఎం ప్రజా సంఘాల బలోపేతం కొరకు కృషి చేశారన్నారు. సిఐటియు రంగంలో, వృత్తి సంఘాలలో, రైతు సంఘంలో పనిచేస్తూ సీపీఎం పార్టీ సభ్యునిగా, టౌన్ సభ్యుడిగా సీపిఎం శాఖ కార్యదర్శిగా పనిచేశారన్నారు. ఆయన ఆశయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనాన్రు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, కుంకు తిరుపతయ్య, అనిగంటి మీనయ్య, నీల రామ్మూర్తి, ఎడ్ల సైదులు, సట్టు శ్రీను, ఎస్కె బనిగి, సతీష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని బైరవునిబండ మాజీ సర్పంచ్ దండ రేణుక అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని బైరవునిబండ గ్రామానికి చెందిన వేముల పద్మకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన 60 వేల రూపాయల చెక్కును కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోదాల నరేందర్ రెడ్డి, చాడ సురేష్ రెడ్డి, చామల మహేందర్‌రెడ్డి, జైపాల్ రెడ్డి, జోగు శ్రీనివాస్, గోదాల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి నాలుగు చెట్లు నాటుద్దాం

### – కౌన్సిలర్ పంగరెక్క స్వామి

భువనగిరి మేజర్‌న్యూస్:ప్రతి ఒక్కరు తమ భాధ్యతగా తీసుకుని నాలుగు చెట్లను నాడుదాం అని 8వ వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి వార్డు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం భువనగిరి పట్టణంలోని 8వ వార్డులో మున్సిపాల్ కమీషనర్ రామాంజుల రెడ్డి సహకారంతో సుమారుగా 100 చెట్లను నాటించారు. ఈ కార్యక్రమములో వార్డు అఫీసర్ శఫియోద్దీన్,సిబ్బంది కృష్ణ,వార్డు ప్రజలు పాల్గోన్నారు.



# భువనగిరి ఎంపిని కలసిన డా॥బొజ్జా సూర్య నారాయణరెడ్డి



భువనగిరి మేజర్‌న్యూస్:తెలంగాణ రాష్ట్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలల రాష్ట్ర ఆద్యక్షులు డా॥బొజ్జా సూర్య నారాయణరెడ్డి భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని అయన నివాసంలో కలసి పూష్పగుచ్చం ఇచ్చి, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెల్పారు. ఈ సందర్భంగా మాటలాడుతు భువనగిరి పార్లమెంట్ పరిదిలోని విద్యా వ్యవస్దను పటిష్టంచేయాలని,అదే విధంగా తెలంగాణలో ఉన్న ప్రయివేట్ కళాశాలల డిగ్రీ, పీజీ కళాశాలలకు సంబందిం చిన విద్యార్ధుల ఫీజు రియంబర్స్‌మేంట్ బకాయలను చెల్లింక పోవడంతో కళాశాలల అద్దెలు విపరితంగా పెరిగి ,తాము దుర్బర జీవితాలను అనుభవిస్తున్నామని తెల్పారు. ఇట్టి విషయంను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అందుకు ఎంపి చామల కిరణ్ కుమార్ బకాయి పడిన ఫీజు రియంబర్స్‌మేంట్‌లను ముఖ్యమంత్రితో మాటలాడి క్లియర్ చేస్తానని హామీ ఇచ్చారు.

# మొహర్రం మజ్లీస్ మాతం ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ రాజేష్ చంద్ర



భువనగిరి మేజర్‌న్యూస్ : పీర్లపండుగ సందర్భంగా భువనగిరిలోని షియా ముస్లీం సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేస్తున్న మొహర్రం మజ్లీస్ మాతం ఏర్పాట్లను డీసీపీ రాజేష్ చంద్ర పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శనివారం భువనగిరి పట్టణంలోని ఖాజీ మొహిల్లాలోని బీబీ కా అశూర్ ఖానా,ఖిల్లా పీర్ల చావడీలను సందర్శించినారు. హైద్రాబాద్ చౌరసస్తాలోని కర్బలా వైదానం,హజ్రత్ సోంటే పీర్ దర్గాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాటలాడుతు ప్రశాంత వాతవరణంలో మాతం ప్రదర్శనను కొనసాగేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు జరగకుండ అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో షియా సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ రజా హుస్సేన్, కార్యదర్శులు సయ్యద్ కల్బే హుస్సేన్,అద్నాస్ రజా, లయాఖ్ అలి,సయ్యద్ హైదర్ పాల్గోన్నారు.

# ఎస్సీ హస్టల్‌ను సందర్శించిన దాసరి స్వామి



భువనగిరి మేజర్‌న్యూస్:భువనగిరి పట్టణ బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు దాసరి స్వామి ఆద్వర్యంలో భువనగిరి పట్టణంలోని ఎస్సీ హస్టల్‌ను సందర్శించారు. ఈ సందర్బంగా హస్టల్‌ను కలియ తిరిగి మాటలాడుతు భోజన సౌకర్యాలు,వసతి,భోజన బిల్లులు సకాలంలో అందుతున్నాయా అని ,విద్యార్ధులకు నాణ్యమైన భోజనం పెడుతున్నార అని,విద్యార్ధులకు బ్యాగులు,నోటుపుస్తుకాలు ఇచ్చారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు బుగ్గ దేవేందర్,జిల్లా ఇంచార్జ మాస శ్రీనివాస్,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిది శ్యామ్,జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు,భువనగిరి పట్టణ ఉపాధ్యక్షుడు కుమార్ తదితరులు పాల్గోన్నారు.

# సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న ఎలిమినేటి జంగారెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి జిల్లా మోట కొండూరు మండల ఉప సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు ఎలిమినేటి జంగారెడ్డి మేడారంలో కొలువైన వన దేవతలు కోరిన కోర్కెలు తీర్చే భక్తుల కొంగు బంగారం అయిన సమ్మక్క తల్లి, సారలమ్మ తల్లుల గద్దెలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎలిమినేటి జంగారెడ్డి మాట్లాడుతూ ఎంతో పరమ పవిత్రమైన ఈ ప్రాంతంలో వెలిసిన సమ్మక్క తల్లిని సారలమ్మ తల్లిని దర్శించుకో వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. జంపన్న వాగులో స్నానాలు చేసి అమ్మ వార్ల గద్దెలను భక్తి శ్రద్ధలతో పూజిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని స్వచ్ఛం గల్ల తల్లులు సమ్మక్క, సారలమ్మ అని అన్నారు. నమ్మి కొలిస్తే వెంట నడిచే తల్లులను నిత్యం స్మరించుకోవాలని అన్నారు. ములుగు జిల్లాకి సమ్మక్క సారలమ్మ ములుగు జిల్లాగా నామకరణం చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : సిఐ శ్రీను



నూతనకల్, మేజర్‌న్యూస్ : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుంగతుర్తి సీఐ శ్రీను ప్రజలకు సూచించారు. శనివారం మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి బ్యాంక్ ఎకౌంటు నెంబర్లను, ఏటీఎం పిన్ నెంబర్లను అడిగినప్పుడు అప్రమత్తమై వారికి ఎలాంటి నెంబర్లను తెలియచేయకూడదని, అలాంటి కాల్స్ వచ్చినప్పుడు కచ్చితంగా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురి అయినట్లయితే వెంటనే పోలీసులను సంప్రదించాలని దానివల్ల కచ్చితంగా ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ జూకూరు సైదులు, హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, సిబ్బంది దామోదర్‌లు పాల్గొన్నారు.

## ఎంఈఎఫ్ జిల్లా ఇంఛార్జ్

# ఇంజ మహేష్‌ను సన్మానించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



రాజాపేట, మేజర్‌న్యూస్ : ఎంఈఎఫ్ జిల్లా ఇంఛార్జ్‌గా ఎంపికైన ఇంజ మహేష్ మాదిగను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, మండల అధ్యక్షులు నమిలా మహేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షలు ఇంజ నరేష్, గొల్లపల్లి రాంరెడ్డి, కొయ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సభను జయప్రదం చేయండి

## తెలంగాణ కళా వేదిక నల్లగొండ జిల్లా అధ్యక్షులు పందిరి సైదులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సభను జయప్రదం చేయండి అని తెలంగాణ కళా వేదిక నల్లగొండ జిల్లా అధ్యక్షులు పందిరి సైదులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన కళాకారులుగా ఆయా పార్టీలకు ఎన్నికలలో ప్రచారం చేశామన్నారు. అదే కారణంగానే మాకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కలేదని నిజాన్ని నిర్భయంగా వెళ్ళదించుతున్నామన్నారు. నాటి నుండి నేటి వరకు సంస్కృతి కళాకారులుగా పోరాటం చేస్తున్న కానీ మమ్మల్ని గత ప్రభుత్వం ఏనాడు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న తెలంగాణలో సంస్కృతి కళాకారులకు సరైన గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కళాకారులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. తెలంగాణ కళావేదిక నల్లగొండ జిల్లా కమిటీ అధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు మునుగోడు మండల కేంద్రంలో జరిగే దగాపడ్డ కళాకారుల గోస సభకు ఉద్యమ నిరుద్యోగ కళాకారులు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సకాలంలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కోడి భీమ్ ప్రసాద్, వనం లింగయ్య, కోడి రాములు, రడం నర్సింగ్ రావు, మల్గ యాదయ్య, జిడిమెట్ల రవీందర్, శివరాత్రి రాములు, గంట నగేష్, మెడీ సైదులు తదితరుల పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఆర్థిక సహకారంతో

# 100 మందికి లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు పంపిణీ

## గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆర్థిక సహకారంతో 100 మంది కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కార్మికుల విభాగం గౌడ్ చర్ల సత్యనారాయణ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో లేబర్ ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు. ఈ సందర్భంగా లేబర్ ఇన్సూరెన్స్ కార్డుల లబ్ధిదారులతో కలిసి కార్మిక విభాగం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఉన్న ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసినారు. గాదరి కిషోర్ కుమార్ ఇదివరకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డుల ప్రతిఫలం వలనే నేడు ఆపదలో ఉన్న కార్మికులకు 9లక్షల ఆర్థిక సహాయం అందింది. అదే విధంగా రోడ్డు ప్రమాదంలో మరణించిన నలుగురు డ్రైవర్స్ కుటుంబాలకు అతి త్వరలో ఒక్కొక్కరికి 5లక్షలు చొప్పున 20 లక్షలు అందజేయనున్నట్లు తెలిపినారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన మరో ముగ్గురు నిర్మాణ రంగ కార్మికులకు 18.9 లక్షల రూపాయలు అతి త్వరలో అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు కూరపాటి సోమేశ్, గుగులోత్ ఈరు నాయక్, రవి, రాజేష్, వెంకన్న జయమ్మ, ముత్తయ్య, రమణమ్మ, సుజాత అభినవ్ రామచంద్రు కార్మికులు పాల్గొన్నారు.




# గృహ జ్యోతిలో పొరపాటును సరిచేయండి

## ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : గృహజ్యోతి స్కీమ్‌లో దరఖాస్తుల నమోదులో జరిగిన పొరపాట్లను సరి చేయండి. అర్హులైన లబ్దిదారులకు ఉచిత విద్యుత్ అందించండి. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ కోసం గృహ జ్యోతి పథకంలో దరఖాస్తు చేసుకున్న అనేకమంది అర్హులకు నేటికీ అమలు కావడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. దరఖాస్తు వివరాలను నమోదు చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం చేసిన తప్పుల కారణంగానే పెద్ద సంఖ్యలో అర్హులకు ఉచిత విద్యుత్ అందడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో, గురువారం గ్రామ ప్రగతిలో పేదలు తమకు ఉచిత విద్యుత్ రావడం లేదని, భారీగా కరెంట్ బిల్లులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ప్రజాపాలన సందర్భంగా చేసుకున్న దరఖాస్తులోని వివరాలను తక్కువ సమయంలో హడావుడిగా నమోదు చేయడం కారణంగా అనేక తప్పులు జరిగాయని తెలిపారు. దీనివలన నిజమైన లబ్ధిదారులు చాలా నష్టపోతున్నారని చెప్పారు. తప్పులను సరిచేసే ఎడిట్ ఆప్షన్ లేకపోవడంతో తప్పులను సరి చేయడం సాధ్యం కాదని అధికారులు చేతులెత్తేస్తున్నారని, లబ్ధిదారులు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న ఫలితం ఉండటం లేదన్నారు. తప్పులను సరిచేసి నిజమైన లబ్ధిదారులకు ఉచిత విద్యుత్ అందించే చర్యలు తక్షణమే చేపట్టాలని సిపిఎం నల్గొండ జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదని అన్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ నాయకులు రాజునాయక్ జన్మదిన వేడుకలు



కొండమల్లేపల్లి మేజర్ న్యూస్ః కొండమల్లేపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో " మన కార్యాలయం - మనందరి కార్యాలయంలో" యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు రమావత్ రాజు నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉన్నదని, వారు రాజకీయాలలో రాణిస్తూ అందరికి ఆదర్శంగా నలిచే విధంగా తమ ఆలోచనలు కలిగి ఉండాలని కోరారు. అదేవిధంగా స్వార్థంతో కూడిన రాజకీయ వ్యవ స్థను, సమాజాన్ని భ్రష్టు పట్టి పీడిస్తున్న అహంకార రాజకీయాలను ప్రారదోలాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జగన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అండుగుల లింగయ్య, మాడ్గుల యాదగిరి, చండూరు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ రవి నాయక్, మాజీ ఉప సర్పంచ్ మంగ్యా నాయక్, తుకారం నాయక్, వషిరాం నాయక్, రమేష్, బాబు, మహేందర్ కృష్ణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయంలో అర్చకుల నియామకాలు అవాస్తం

## ఈవో జయరామయ్య

కనగల్,మేజర్‌న్యూస్ఃమండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్దగల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఇటివల కొన్ని దిన పత్రికలు,సోషల్ మిడీయాలో వస్తున్న అవాస్తవాలను ఖండిస్తు బుధవవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎల్లమ్మ ఆలయంలో ఏలాంటి నోటిపికేషన్ లేకుండా అర్చక ఉద్యోగుల నియామకం జరిపారని పనికట్టుకుని ఆవాస్తవాలను ప్రచారం చేస్తున్నారన్నారు.ఎద్దైన నోటిపికేషన్ వస్తే అది దేవాదాయ ధర్మధాయ శాఖ వారి ఆద్వర్యంలో నోటిపికేషన్ వెలువడుతుందన్నారు.దాని ద్వారనే నియామకాలు జరుగుతాయన్నారు.ఉద్యోగాలు నింపుటకుగాని,తీసి వేయుటకుగాని ఈవో పరిధిలో ఏమి ఉండదన్నారు.ఉత్తర్వుల అనంతరం నియామకాలు జరుగుతాయన్నారు.ఏలాంటి అపోహాలకు తావు లేదన్నారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు,సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

### పీర్ల కొట్టం ఖాళీ స్థలం కొనుగోలుకు

## లక్ష రూపాయల విరాళం అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చల్మెడ గ్రామంలో పీర్ల కొట్టం ముందు గ్రామస్తుల సౌకర్యార్థం ఖాళీ స్థలం కొనుగోలు కొరకు ఉత్సవ కమిటీ సభ్యుల కోరిక మేరకు మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మేకల ప్రమోద్ రెడ్డి శనివారం ఒక 1,00,000/- రూపాయలు విరాళం అందజేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో, రాజన్న అభిమానిగా విరాళం అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదేవుడి దయతో గ్రామస్తులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బాతరాజు సత్తయ్య, బాతరాజు నర్సింహా, కర్నాటి రామకృష్ణ, బాతరాజు శంకరయ్య,పగిళ్ల యాదయ్య, షేక్ జానీ, కొంక అంజయ్య, కొంక పెంటయ్య, కొంక కాశయ్య,కొంక నర్సింహా,కొంక చంద్రయ్య పాల్గొన్నారు.

## 58 సంవత్సరాలకే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని సిపిఎం డిమాండ్



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : గరిడేపల్లి సిపిఎం మండల కార్యదర్శి యాకూబ్ మాట్లాడుతూ 58 సంవత్సరాలకే నూతన పెన్షన్లు మంజూరు చేయాలని టీఆర్ఎస్ ప్రభుత్వం 2021లో ఫిబ్రవరిలో మండలంలో 8000 మంది దరఖాస్తు చేసుకుంటే మూడు సంవత్సరాల నుండి కొత్త పెన్షన్ లేక చాలామంది వితంతువులు, వికలాంగులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఈ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని యాకూబ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలు ఎంతో ఆశతో కాంగ్రెస్‌ని అధికారంలోకి తెచ్చారని వారి ఆశలు ఆడియాశలు చేయకుండా కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు.

## తాండ్ర అమరావతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



గుండాల మేజర్ న్యూస్: గుండాల మండల మాజీ ఎంపీపీ తాండ్ర అమరావతి ఈ రోజు ఉదయ్య గుండెపోటుతో మృతిచెందటం జరిగింది. విషయం తెలసుకున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐల్లయ్య గుండాల మండలం మురిపడిగా గ్రామంలో అమరావతి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అమరావతి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బీర్ల ఐలయ్యతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి గౌడ్, మధుసూధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### దుర్గాపురం బైపాస్ నుంచి

## బండపాలెం వరకు సర్వీస్ రోడ్డు నిర్మించాలి

### కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీలకు వేర్వేరుగా వినతులు





కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడ మండలంలోని పలువురు రైతులు కొత్తగా నిర్మిస్తున్న ఖమ్మం హైవేకు దుర్గాపురం బైపాస్ నుంచి బండపాలెం వరకు సర్వీస్ రోడ్డు నిర్మించాలని కోరుతూ వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, ఎంపీ రఘునందన్‌రావులను వేర్వేరుగా కలిసి వినతి పత్రాలు అందించారు. తమ్మరబండపాలెం, అల్వాలపురం, అశోక్ నగర్, దుర్గాపురం గ్రామాల రైతులు మాట్లాడుతూ హైవే కోసం భూమిని ఇచ్చి సహకరించామన్నారు. హైవే నిర్మాణం చేస్తూ మిగిలిఉన్న తమ పొలాలకు రాకపోకలు సాగించుకునేందుకు సర్వీస్ రోడ్డు లేకుండా హైవే నిర్మించడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సర్వీస్ రోడ్డు లేకపోతే తమ పంట పొలాలకు రాకపోకలు సాగించాలంటే 5, 6 కిలోమీటర్లు తిరిగి రావాల్సి వస్తుందన్నారు. గ్రామంలోని ప్రాచీన ఆలయాలకు రాకపోకలు సాగించాలన్నా సర్వీస్ రోడ్డు ఉంటే భక్తులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తమ గ్రామాలకు సర్వీస్ రోడ్డు మంజూరయ్యేలా చర్యలు చేపట్టాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు నూనె సులోచన, కనగాల నారాయణ, మల్లెబోయిన వెంకటేష్ బాబు, రైతులు పోతురాజు హరికృష్ణ, జి.కోటి నారాయణ, వి దాసు, ఏ నాగేశ్వరరావు, పి కోటయ్య, పి గోవిందు, కె అప్పారావు, ఎస్ రామకృష్ణ పాల్గొన్నారు.

## పాఠశాలల పాత భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలి

### సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : పాఠశాలల పాత భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలని సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉత్తర మధ్య నైజీరియాలో పాఠశాల భవనంలో కూలి 22 మంది విద్యార్థులు చనిపోగా, వందలాది విద్యార్థులు శిథిలాల కింద కొట్టుమిట్టాడుతున్నారన్న వార్త కలిచివేస్తుందని పేర్కొన్నారు. ఏ ప్రమాదం జరగకముందే రాష్ట్రంలో ఉన్న పాఠశాలల పాత భవనాలను గుర్తించి, వాటి స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలని కోరారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని వెంకిర్యాల గ్రామంలో చిలుగు రాజు సత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం సత్తమ్మ దశదిన కర్మక శ్రీ మాతృ సేవా సమితి అధ్యక్షులు తలారి మల్లేష్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మాతృ సేవా సమితి సభ్యులు సత్యనారాయణ,చింతల మహిపాల్ రెడ్డి,జంగయ్య, అనిల్, టంగుటూరి గణేష్, శివ, కాశి విశ్వనాద్,మహేందర్,శ్రీనివాస్,అరిగె లింగం, భాస్కర్, నోముల శ్రీరాములు,చెరుకు ఎల్లేష్ గౌడ్,ఉప్పల వెంకటేష్,చింతల సురేందర్, వెంకటేష్, చిలుగు రాజు,జిల్కపల్లి నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను అందుబాటులోకి తీసుకురావాలి



భువనగిరి, మేజర్‌న్యూస్ : నీరుపేద వ్యాపారస్తుల కోసం గత బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి భువనగిరి నడ్డిబోడ్డున ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను నిర్మాణం పూర్తి చేస్తే, ఇటివల పోసపు మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండ మీనమేసాలు చేస్తుందని భువనగిరి పట్టణ బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా శనివారం బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆబోతుల కిరణ్ కుమార్ ఆద్వర్యంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను పరిశీలించి మాటలాడుతు ప్రజలను మోసపు మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ పార్టీ ముఖ్యమంత్రి ఇచ్చిన గ్యారంటి పథకాలను ఏ ఒక్కటి కూడ అమలు చేయడంలేదు అని,రైతులకు ఇవ్వాలసిని రైతు భరోసా నేటికి వేయలేదని, నిరుద్యోగులకు ఉద్యోగ బృతిని అమలు చేయడంలేదని,పించన్‌లను పెంచుతామని చెప్పి వాటిని కూడ అమలు చేయడంలేదని, అడ్డ బిడ్డలకు రూ॥2500 ఇస్తామని నేటికి ఇవ్వడంలేదని, విద్యార్ధులకు స్కూటి కూడ ఇవ్వలేదని అన్నారు.గత ప్రభుత్వ హయంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి భువనగిరి పట్టణంను అన్ని విధాలుగా అబివృద్ధి చేసారని, నీరుపేద వ్యాపారస్తుల కోసం ఈ మార్కెట్‌ను పూర్తి చేస్తే దానిని వ్యాపారస్తులకు ఇవ్వకుండ అలానే ఉంచారని, ఇకనైన కేటాయించక పోతే బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమములో మాజీ మున్సిపాల్ చైర్మన్ అంజనేయులు,మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య,కొలుపుల అమనేందర్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి,పంగరెక్క స్వామి,నాగులు,తదితరులు పాల్గోన్నారు.

### చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## ఉచిత వైద్య శిబిరం

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ రినెం.336/2024 ఆధ్వర్యంలో బి.యన్.రెడ్డి నీలాద్రి హాస్పిటల్స్, మాల్ పద్మావతి హాస్పిటల్స్ వారి నేతృత్వంలో వైద్య రంగంలో అనుభవం కలిగిన డాక్టర్లచే చింతపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయబడుతుందని చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో బి.పి,షుగర్ టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేయబడుతుందని, మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రెస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు కోరారు.

## గోల్కొండలోని శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాలను

# ప్రశాంతంగా జరిగేందుకు పటిష్ఠమైన చర్యలు

## ప్రిన్సిపల్ సెక్రెటరి శైలజ రామయ్యార్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః గోల్కొండ కోటలోని చారిత్రాత్మకమైన శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఆదివారం జరిగే ఆషాడ మాసం మూడో బోనం సమర్పణ బోనాల ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం గోల్కొండ కోట ఆవరణలో పోలీస్,రెవెనూ,విద్యుత్, ఆర్. అండ్ బి.,దేవాదాయ,వైద్య,మున్సిపల్,అగ్ని మాపక శాఖల అధికారులతో ప్రత్యేకంగా ఆమె సమీక్షా సమావేశం నిర్వహించి, సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయానికి విచ్చేసే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు నిరంతరం బందోబస్తును పర్యవేక్షించాలని, ఆర్. అండ బి. శాఖ అధికారులు,భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా బారికేట్లను ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా టాయిలెట్స్‌ను ఏర్పాటు చేయాలని, అగ్ని మాపక శాఖ అధికారులు ఫైర్ ఇంజన్లు,వైద్య ఆరోగ్య శాఖ అంబులెన్స్‌లు సిద్దంగా ఉంచాలని ఆమె సూచించారు. విద్యుత్ శాఖ రెప్పపాటుకూడ విద్యుత్ సరఫరాకు ఏలాంటి అంతరాయం కలుగకుండ విద్యుత్ సరఫరా చేయాలని, సి.సి. కెమెరాలద్వారా అనుక్షణం పరిస్థితిన పర్యవేక్షించాలని,బల్దియా అధికారులు,దేవస్థాన పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా, రెవెన్యూ శాఖ ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఆమె సూచించారు. బోనాలు ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ కమీషనర్ హన్మంతరావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,నగర అదనపు కమీషనర్ విక్రమ్‌సింగ్ మాన్, డిప్యూటీ పోలీస్ కమీషనర్ చంద్రమోహన్, ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అర్వింద్ మహేష్‌కుమార్,దేవాలయ కమిటీ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరాజు కోవెల,గోల్కొండ డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్,గోల్కొండ మండల తహసిల్దార్ దండు అహల్య తదితరులు పాల్గొన్నారు.

## వయో వృద్ధుల సమస్యలను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేలా త్వరలో ప్రత్యేక వెబ్ పోర్టల్‌ను ప్రారంభిస్తాం-జిల్లా కలెక్టరు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః వయో వృద్దులు ఏదుర్కొంటున్న సమస్యలను రానున్న రోజుల్లో ఆన్‌లైన్‌లో నేరుగా దరఖాస్తు చేసుకునేలా త్వరలో ప్రత్యేకంగా వెబ్ పోర్టల్‌ను ప్రారంభిస్తామని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. వయో వృద్దుల ఆస్తి వివాదాలకు సంబంధించి జిల్లాలో 200 పై చిలుకు కేసులను పరిష్కరించామని,సీనియర్ సిటిజన్ కేసులు పరిష్కారంలో హైదరాబాద జిల్లా ఉన్నత స్థానంలో ఉందన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా వయో వృద్దుల సంక్షేమ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో వయో వృద్దులకు ఏలాంటి ఇబ్బందదులు కలుగకుండా తమ ఆస్తులకు సంబంధించిన సమస్యలను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేవిధంగా ప్రత్యేకంగా వెబ్ పోర్టల్‌ను జిల్లాలో ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. జిల్లాలో వయో వృద్దుల సంక్షేమంకోసం తీసుకున్న వివిధ చర్యలను వివరించారు. జిల్లాలో ఉన్న అన్ని వృద్ధాశ్రమాలను దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుసంధానం చేసి,వివిధ రకాల జబ్బులకు చికిత్స చేయనున్నట్లు ఆయన చెప్పారు. జిల్లాలో ఉన్నటువంటి అన్ని వృద్ధా ఆశ్రమమలు యాజమాన్యాలతో ఒక ప్రత్యేక సమావేశంను ఏర్పాటుచేసి,వారు ఇస్తున్న సేవలను ,సౌకర్యాల గురించి తెలుసుకుంటామని,అంతేకాకుండా వృద్ధ ఆశ్రమలను సరియైన పద్ధతిలో నిర్వహించేవిధంగా తగిన సూచనలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వయో వృద్దుల సంక్షేమ అధికారి ఏ. రాజేందర్,జిల్లా వైద్యాధికారి డా. వెంకటి,ఏ.సి.పి. ఆంజనేయులు,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో దశరథ్ సింగ్, బల్దియా పి.ఓ. అలీం,ప్రియదర్శిని,తివారి తదితరులు పాల్గొన్నారు.

# పాత బస్తీలో కొలువైన బీబీకా ఆలంను సందర్శించి, దట్టీలను సమర్పించిన నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః మొహర్రం పండుగను పురస్కరించుకుని శనివారం నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా పలువురు నగర పోలీసు ఉన్నతాధికారులతోకల్సి పాతబస్తీలోని చారిత్రాత్మకమైన బీబీకా ఆలంను సందర్శించి, అక్కడ ప్రత్యేకంగా పీర్లకు దట్టీలను సమర్పించి,ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీబీ కా ఆలం నిర్వాహకులు ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్‌కు ఘన స్వాగతంపలికి,ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా నగర అదనపు సి.పి. విక్రమ్ సింగ్ మాన్, నగర ట్రాఫిక్ అదనపు సి.పి. పి. విశ్వ ప్రసాద్, సౌత్ జోన్ డి.సి.పి.,నగర ట్రాఫిక్ డి.సి.పి.,తదితర ఇతర పోలీసు అధికారులతోకల్సి మొహర్రం పండుగ రోజున పాతబస్తీలో నిర్వహించే అంబారీ ఊరేగింపు రూట్ ర్యాలీ మార్గంను పూర్తిగా పరిశీలించి,ఊరేగింపు సందర్భంగా ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకో కుండా గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని, విధి నిర్వహణలోనున్న తమ పోలీసులకు ఊరేగింపు నిర్వాహకులు, స్థానికులు, మైత్రి,పీస్ కమిటీ సభ్యులుకూడ పూర్తిగా సహకరించాలన్నారు.

## అన్నదానం



ఆర్‌కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బసవతారకం హాస్పటల్లో 400మందికి అన్నదానం నిర్వహించారు. డైరెక్టర్ రంజిత్ కుమార్ కుమారుడు విశ్వక్సేన మొదటి పుట్టినరోజును పురస్కరించుకుని ఈ అన్నదానం నిర్వహించారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## తెలంగాణ రాష్ట్ర నూతన డి.జి.పి. జితేందర్‌ను కలిసిన టి.ఎన్.జి.ఓ.స్ యూనియన్ కేంద్ర సంఘం ప్రతినిధి బృందం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః తెలంగాణ రాష్ట్ర నూతన డి.జి.పి.గా జితేందర్ నియామకం కావడంపట్ల టి.ఎన్.జి.ఓ.స్ యూనియన్ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీల ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగాకల్సి ఆయనకు శాలువాకప్పి ఫ్రూట్స్‌ను అందజేసి శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి.జి.పి. కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులతోపాటు వివిధ ఆఫీసుల్లో పనిచేసిన ఉద్యోగులకు తగిన భద్రత కల్పించాలని వారు కోరారు. అందుకు డి.జి.పి.జితేందర్‌గారుకూడ సానుకూలంగా స్పందించి,మీరు ప్రభుత్వానికి ౹-ప్రజలకు వారధిగా పనిచేయుచున్నందున మీకు కావల్సిన భద్రత కల్పించడ తమ బాధ్యతఅని వారు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్,సెంట్రల్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ సత్యనారాయణగౌడ్,సిటీ ఆఫ్ స్ హైదరాబాద్ అధ్యక్షులు శ్రీకాంత్,భాగ్యనగర్ హౌజింగ్ సోసైటీ సభ్యులు మల్లారెడ్డి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా డివిజన్ లోని నాయక్ నగర్ బంజారా కాలనీలో వీధి దీపాల రిపేరు పనులు శనివారం అధికారులు చేపట్టారు, డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి గత గురువారం కాలనీలో పాదయాత్ర చేపట్టి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ సమస్యలపై కార్పోరేటర్ ప్రత్యేక ధృాష్టి సారించి, సమస్యల పరిష్కారానికి కృాషి చేస్తున్నారు దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కాలనీ కాంగ్రెస్ నాయకులు విట్టల్ నాయక్ కార్పొరేటర్ స్వర్ణ రాజుకు ధన్యవాదాలు తెలిపారు



హస్తినాపురం డివిజన్ పరిధిలోని ద్వారక నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన క్లియర్ వ్యూ ఆప్టికల్ షాప్ ను స్థానిక కార్పొరేటర్ బానోతు సుజాత నాయ క్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు సరసమైన ధరలకు నాణ్యమైన కంటి అద్దాలను అందించాలని షావు యాజమాన్యానికి సూచించారు... కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్....

## శివసేనారెడ్డిని సన్మానించిన జిల్లా యువజన కాంగ్రేస్ అధ్యక్షులు బర్రె నరేష్



భువనగిరి మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటి చైర్మన్ శివసేనా రెడ్డిని యాదాద్రిభువనగిరి జిల్లా యువజన కాంగ్రేస్ అధ్యక్షులు బర్రె నరేష్ ఆద్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.శనివారం బర్రె నరేష్ ఆద్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటి చైర్మన్ ను గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో కలసి శుభాకాంక్షలు తెల్పారు.వీరి వెంట జిల్లా కార్యదర్శి చేగూరి బాబు,బీబీనగర్ మండల అధ్యక్షులు ఆలేటి రామ కొండల్,ఆసేంబ్లీ ప్రదాన కార్యదర్శి పిల్లి సాయి కుమార్,సాయి పాల్గోన్నారు.

## వడాయిగూడెంలోని నర్సరీని సందర్శించిన జడ్పీ సీఈవో శోభారాణి



భువనగిరి మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని వడాయిగూడెం గ్రామములోని నర్సరీని జడ్పీ సీఈవో శోభారాణి శనివారం సందర్శించినారు.అనంతరం ఇంటింటికి మొక్కల పంపిణి కార్యక్రమములో భాగంగా మొక్కలను పంపిణి చేసారు.ఈ సందర్బంగా మాటలాడుతు వృక్ష మహోత్సవంలో భాగంగా గ్రామానికి ఇచ్చిన టార్గెట్‌ను మొక్కలను నాటి సంరక్షించాలని తెల్పారు.అలాగే గ్రామములోని ప్రభుత్వ భూములలో కూడ మొక్కలను నాటాలని తెల్పారు.ఈ కార్యక్రమములో గ్రామ పంచాయితీ కార్యదర్శి కె.అమని,ఫీల్డ్ అసిస్టెంట్ బబ్బూరి శంకర్ గౌడ్, గ్రామస్దులు,కూలీలు పాల్గోన్నారు.

## బూడిద సత్తమ్మకు ఘనంగా నివాళ్ళులు అర్పించిన సుధగాని హరిశంకర్ గౌడ్



ఆత్మకూర్(ఎం), మేజర్ న్యూస్ ః మండల కేంద్రం నకు చెందిన బూడిద రాజు తల్లి బూడిద సత్తమ్మ మరణించడంతో విషయంను తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు సుధగాని హరిశంకర్ గౌడ్ ఆమె పార్థివ దేహనికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు మనోధైర్యంను కల్పించారు. ఈ కార్యక్రమములో జిల్లా నాయకులు కొరె బిక్షపతి తదితరులు పాల్గోన్నారు.

## స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఐపిఎస్ పీవీ రమాశత్రి



భువనగిరి మేజర్‌న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లాలో ని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామిని శనివారం ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఐపిఎస్ పీవీ రమాశత్రి మరియు డిజిపి ప్రీజాన్ కుటుంబ సభ్యులు దర్శించుకుని స్వామి ఆశీస్సులను అందుకున్నారు.

## కోర్టులో స్పెషల్ అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్‌గా కంచు కొమ్ముల శ్రీనివాస్

### సన్మానించిన హరీష్, హనుమయ్య



అడవిదేవులపల్లి మేజర్ న్యూస్ః మిర్యాలగూడ సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నందు స్పెషల్ అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్‌గా నియమితులైన కంచు కొమ్ముల శ్రీనివాస్ కి ఘనంగా సన్మానించిన ఎన్ఎస్‌యుఐ మండల నాయకులు హరీష్ కంచుకొమ్ముల, హనుమయ్య కలకొండ శ్రీనివాస్‌ని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని నా యొక్క నియామకానికి సహకరించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోదిల శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన

తిరుమలగిరి సాగర్ మేజర్ న్యూస్ః మండలంలోని నాయకుని తండాలో విలేజ్, హెల్త్ న్యూట్రిషన్ డే సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు సీజనల్ వ్యాధులపై యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రసవం చేయించాలని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి వేల డబ్బులు ఖర్చు వృధా చేయకూడదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నాయన్నారు. పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత గురించి తెలియజేశారు. అదేవిధంగా డ్రై డే ఫ్రై డే అంటే ఇళ్లలో నీళ్ల టబ్బులు, తొట్టెలు, వారానికి ఒక్కసారి శుభ్రంగా క డిగి నీళ్లను పారబోయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రతన్ స్టెఫీ, ఏఎన్ఎం సిహెచ్ ప్రమీల, ఆశా వర్కర్ విజయ, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



## కొండగడప నుండి బజిలాపురం వరకు బిటి రోడ్ వేయాలి




మోత్కూర్ మేజర్ న్యూస్ః కొండగడప నుండి బజిలాపురం లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వరకు బిటి రోడ్ వేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, సీనియర్ నాయకులు పైళ్ళ యాదిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొండగడప నుండి బజిలాపురం వరకు బిటి రోడ్ నిర్మాణం వల్ల నల్లగొండ, నార్కట్‌పల్లి వెళ్లే వారికి సుమారు ఎనిమిది కిలోమీటర్ల దూరం తగ్గుతుందని, ఆర్ అండ్ బి అధికారులు సర్వే నిర్వహించి తగిన నిధులు కేటాయించాలని క్రోఆరు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పట్టణ కమిటీ సభ్యులు చింతల కృష్ణారెడ్డి, మాంద్ర చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులను బిసి–డి నుండి బిసి–ఎ లోకి మార్చాలి



వలిగొండ, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ముదిరాజులను బిసి–డి నుండి బిసి–ఎ లోకి మార్చాలని ముదిరాజ్ మహాసభ యాదాద్రి జిల్లా అధ్యక్షులు కొల్పుల హరినాథ్ ముందిరాజ్ అన్నారు. శనివారం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు కొల్పుల హరినాథ్ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుండి 20వ తేది వరకు రెవిన్యూ అధికారికి వినతిపత్రం ఇవ్వాలని గోడ పత్రికను ఆవిష్కరించారు.మత్స్య కారుల అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా 75% సబ్సిడితో కూడిన రుణాలను మంజూరు చేయుటకు 1000 కోట్లు నిధులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బండి రవి ముదిరాజ్, అరూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ నిమ్మల గుట్ట ముదిరాజ్ సభ్యులు నిమ్మల రవి ముదిరాజ్, నిమ్మల భిక్షం ముదిరాజ్, నిమ్మల స్వామి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకో లేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో.

# కళ్యాణ తంతులో

# జిలకర బెల్లం చూపిస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్య క్షేత్రంలో శనివారం భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ధర్మ దర్శనానికి రెండు గంటలు ప్రత్యేక దర్శనానికి గంట సమయం పడుతోంది. ప్రధా నాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హెూమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన. శనివారం వచ్చిన ఖజానా 37,13,912.

## తెలంగాణలో గురుకుల పాఠశాలలను పెంచాలని

# మంత్రి పొన్నంకు వినతి పత్రం



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణలో గురుకుల పాఠశాలలను పెంచాలని అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గండిచేర్వు వెంకన్న ఆధ్వర్యంలో శనివారం నల్గొండలో బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో గురుకుల పాఠశాలల్లో కూడా అడ్మిషన్లు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కోరడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరటి మల్లేష్ యాదవ్, విద్యార్థి సంఘం నాయకుడు గాధగోలు మహేష్ గౌడ్, మునుగోడు మండల అధ్యక్షులు ఈర్ల లింగస్వామి యాదవ్, కృష్ణరాజు, కెపి రాజు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో ప్రముఖులు

# వేరువేరుగా పూజలు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శనివారం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న వారలు తెలంగాణ రాష్ట్ర మాజీ చీఫ్ సెక్రటరీ శైలేంద్ర కుమార్ జోషి, మంచిర్యాల జిల్లా ఎస్పీ భాస్కరరావు, ప్రముఖ న్యూమరాలజిస్ట్ ఆధ్యాత్మిక సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ వీరు వేరువేరుగా స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఈవో ఏ.భాస్కరరావు దర్శన ఏర్పాట్లు గావించి యున్నారు. దర్శనానంతరం ఆశీర్వచన మండపం వద్ద వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా ఆలయ ఈవో లడ్డు ప్రసాదం అందజేశారు.



# చేనేత కుటుంబంను

# పరామర్శించిన గంజి మురళి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం చేనేత పట్ల నిర్లక్ష్యం కారణంగా ఉపాధి కరువై అప్పుల భారం మోయలేక ఆత్మహత్య చేసుకున్న పవర్ లూమ్ కార్మికుడు ఏల శంకరయ్య కుటుంబానికి 10 లక్షలు ఆర్థిక సహాయం అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ డిమాండ్ చేశారు. శనివారం కట్టంగూరు మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో అప్పుల భారంతో ఆత్మహత్య చేసుకున్న మరమగ్గం కార్మికుడు ఏల శంకరయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా గంజి మురళీధర్ మాట్లాడుతూ చేనేత కార్మికుల బట్టలకు మార్కెట్ లేక ఉపాధి కరువై అప్పుల భారంతో 8మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే చేనేత కార్మికులకు గతంలో ప్రకటించిన పథకాలు త్రిఫ్ట్ ఫండ్, చేనేత మిత్ర చేనేత బీమా అమలు చేయాలని, ప్రభుత్వమే పేరుకుపోయిన వస్త్రాల నిలువలను కొనుగోలు చేసి కార్మికులకు ఉపాధి కల్పించడం కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న ఏల శంకరయ్య కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియో ఇవ్వాలని, కూతురు, కుమారుడి చదువులకు పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో జిల్లా నాయకులు బొమ్మ రాములు, గంజి శంకరయ్య, బొమ్మ ప్రసాద్ ,మృతుడి భార్య లింగమ్మ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ పట్టణం

# ఆదర్శంగా తీర్చిదిద్దుతా

## బుర్రి శ్రీనివాస్ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ పట్టణంలో రూ.700 కోట్లతో చేపట్టే బైపాస్ వలన ఎవరికి నష్టం జరగకుండా పరిహారం ఇచ్చే విధంగా అన్ని చర్యలు చేపట్టినట్లు నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నల్గొండ పట్టణంలోని 5, 20, 21, 43వ వార్డులలో గొల్లగూడెం నుంచి పెద్ద బండ వరకు, కలెక్టరేట్ వద్ద టియుఎఫ్ఐడిసి నిధులతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ పట్టణంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో కోట్లాది రూపాయలతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లు పేర్కొన్నారు. రెండు సంవత్సరాల లోపు నల్గొండ పట్టణంలో అన్ని వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజీలో వోల్టేజీ, తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని తెలిపారు. బైపాస్ నిర్మాణంపై కొందరు రాజకీయం చేస్తున్నారని అన్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణ వలన ఏ ఒక్కరికి నష్టం జరగకుండా మార్కెట్ రేటు ప్రకారం మంత్రి కోమటిరెడ్డి సహకారంతో వారికి నష్టపరిహారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. నల్లగొండ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు గోగుల శ్రీనివాస్, ఇబ్రహీం, ఖలీల్, సమద్, పున్న గణేష్, బాబా, భాస్కర్, బోగరి ఆనంద్, పప్పు సాయి, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, అల్లి సుభాష్ యాదవ్, నల్లగొండ అశోక్, పున్న పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలలో పెండింగ్‌లో

# ఉన్న సమస్యలను

# వెంటనే పరిష్కరించాలి

## – సిపిఎం




చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః గత బీఆర్ఎస్ పాలనలో గ్రామాలలో అనేక సమస్యలు అలాగుననే ఉన్నాయని,కాంగ్రేస్ ప్రభుత్వలోనైన పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అందుకు ఇటివల నియమింప బడిన స్పెషల్ అధికారులు చొరవ తీసుకుని క్లియర్ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి పైదులు,జిల్లా కమీటి సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి అన్నారు.ఈ సందర్బంగా శనివారం మండల పరిదిలోని పంతంగి,అంకిరెడ్డిగూడెం,ధర్మోజీగూడెం గ్రామాలలో సిపిఎం పోరుబాట కార్యక్రమములో భాగంగా మాటలాడుతు తెలంగాణ రాష్ట్రంలో గత బీఆర్ఎస్ పార్టీ నామమాత్రపు నిధులను ఇచ్చి అబివృద్దిని కుంటు పడేసిందని ఆరోపించారు.పంతంగి గ్రామములో గత 10 సంవత్సరాల క్రితం శంకుస్దాపన చేసిన ఎస్సీ కమ్యూనిటి హల్ నిర్మాణం అలానే ఉన్నదని,గత ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి ప్రారంబించిన గౌడ సంఘ భవనం, కూరగాయల మార్కెట్ యార్డ్ నేటికి పూర్తికాక అసంపూర్తిగానే ఉన్నదని తెల్పారు. అంకిరెడ్డి గ్రామములో 50మందికి పైగ రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, ఇండ్ల స్దలాలు లేక గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని, ధర్మోజిగూడెం గ్రామములో సీసీ రోడ్లు లేవని,ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు అని తెల్పారు.ఈ పోరుబాటలో జిల్లా కమీటి సభ్యులు గడ్డం వెంకటేశ్, మండల కార్యవర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి,మండల కమీటి సభ్యులు చీరిక అలివేలు, నాయకులు అంతటి ఆశోక్,రత్నం శ్రీకాంత్, మహేష్, యాదయ్య, శ్రీనివాస్ రెడ్డి పాల్గోన్నారు.

# స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామికి

# ప్రప్రధమ సుప్రభాత సేవ





భువనగిరి మేజర్‌న్యూస్ఃస్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రప్రధమ సుప్రభాత సేవను అర్చకులు నిర్వహించారు. తెల్లవారు జామున స్వామి వారిని ఉదయం 5 గంటలకు ఆలయ ఆర్చకులు సుప్రభాత సేవతో మేల్కోలిపినారు. 6 గంటలకు స్వామి వారికి ప్రదాన ఆలయంలో తోమాల సేవను నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా పూలతో ఆలంకరించారు. 7 గంటలకు వేద పండితులు తులసీదళాలు, పలు రకాల పూలతో సహస్రనామార్చన చేసారు. స్వామికి శనవారపు వసంతోత్సవంను నిర్వహించారు. ఉదయం 10ః30గంటలకు వెంకటేశ్వర స్వామి పద్మావతి అలివేలు మంగమ్మ,కళ్యాణమహోత్సవంనకు భక్తులు వేలాధిగా కనుల పండుగగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.